# బదర్ యుద్ధ పరిస్థితులు, సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 21.07.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ○ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి. బదర్ యుద్ధము ముగిసిన తర్వాత ఖైదీలతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యవహరించిన సత్ప్రవర్తన గురించి తబ్ఖాత్ ఇబ్నె సాద్‌లో ఇట్లు వ్రాసి ఉన్నది. బదర్ ఖైదీలు వచ్చినప్పుడు వారిలో వారి (స.అ.స.) చిన్నాన హజ్రత్ అబ్బాస్ రజియల్లాహు తఆలా కూడ వుండిరి. వారు (స.అ.స.) నిద్ర పోలేకపోయిరి. అనుచరులలో ఎవరో ఒకరు ఇట్లు అడిగెను. ఓ దైవ ప్రవకా! మీకెందుకు నిద్ర పట్టడం లేదు? అబ్బాస్ బాధతో రోధిస్తున్నందుకు అని వారు స.అ.స. సమాధానమిచ్చిరి. కావున ఒక వ్యక్తి వెళ్లి అబ్బాస్ (రజి) తాళ్లను వదులు చేసెను. దైవ ప్రవక్త స.అ.స. ఇట్లడిగిరి. అబ్బాస్ రోధిస్తున్న శబ్దం నాకెందుకు వినిపించడం లేదు? ఒక వ్యక్తి ఇట్లు సమాధానమిచ్చెను. అబ్బాస్ (రజి) తాళ్లను వదులుగా చేశాము. వారు స.అ.స ఇట్లు ఆదేశించిరి. అలాగైనచో అందరి ఖైదీల తాళ్లను వదులుగా చేయండి.

సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకములో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాసిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములకు ఇట్లు ఆదేశమిచ్చిరి. ఖైదీలతో మృదువుగా, మంచిగా వ్యవహరించండి, వారికి విశ్రాంతి కలిగించండి. అనుచరులు తమ యజమాని స.అ.స. ప్రతి కోరికను తీర్చుటకు ఇష్టపడేవారు. ఈ ఉపదేశమును ఎంత చక్కగా ఆచరించారంటే ప్రపంచ చరిత్రలో దీనికి మరో ఉదాహరణ లేదు. ఖైదీలతో ఈ సత్ప్రవర్తనను ఈ క్రింది విధంగా సర్ విలియమ్ మియూర్ అంగీకరించెను.

ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆదేశానుసారము అన్సార్, ముహాజిర్లు అవిశ్వాసులైన ఖైదీలతో ఎంతో ఆప్యాయత, ప్రేమానురాగాలతో వ్యవహరించిరి. కావున కొందరు ఖైదీలు తమ సాక్ష్యమును చరిత్రలో ఇట్లు లిఖించారు. మదీనా వాసులను దేవుడు కరుణించుగాక! వారు మమ్ములను సవారిపై కూర్చోబెట్టి వారు స్వయంగా నడిచేవారు. గోధుమలతో చేసిన రొట్టెలను మాకు తినిపించి వారు కేవలం ఖర్జూరములు తిని పూట గడుపుకునేవారు. ఈ సత్ప్రవర్తన వలన కొందరు ఖైదీలు ప్రభావితులై ఇస్లాంను స్వీకరించినందుకు మనము ఆశ్చర్యపడకూడదు. ఇటువంటి వారికి వెంటనే స్వతంత్రత ఇవ్వబడెను. ఇస్లాం స్వీకరించని వారిపై సైతం ఈ సత్ప్రవర్తన వలన మంచి ప్రభావము పడెను.

బదర్ యుద్ధము మరియు దాని ప్రభావముల గురించి ఇట్లు వ్రాయబడెను. బదర్ విజయ శుభ

వార్త తీసుకొని అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి), జైద్ బిన్ హారిస (రజి) మదీనాకు వచ్చినప్పుడు వారి నోట శుభవార్త ప్రకటన విని అల్లాహ్ శత్రువు కాబ్ బిన్ అష్రఫ్ యూదుడు తిరస్కరించి ఇట్లనెను. ఒక వేళ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ పెద్ద పెద్ద నాయకులను హతమార్చినచో ఇక భూమి మీద కాకుండా భూమి లోపల ఉండడమే మేలు (అనగా బ్రతకడం కన్నా చనిపోవడమే ఉత్తమం).

మౌలానా షిబ్లీ నూమీనా తమ పుస్తకములో బదర్ యుద్ధ ఫలితములను వెల్లడిస్తు ఇట్లు వ్రాసిరి. బదర్ యుద్ధము ధార్మిక, దేశ పరిస్థితులను పూర్తిగా మార్చి వేసెను. వాస్తవానికి ఇది ఇస్లాం అభివృద్ధికి మొదటి అడుగు అని భావించవచ్చును. ఖురైష్‌లోని పెద్ద పెద్ద నాయకులలో ఒక్కొక్కరు ఇస్లాం ప్రగతికి అడ్డుగా వుండిరి వారందరు హతమైపోయారు.

ఉత్బ, అబూజహల్ మరణించడంతో ఖురైష్‌లు అబూసుఫ్యాన్‌కు రాజ కిరీటం తొడిగిరి. తద్వారా అమ్వీ ప్రభుత్వ పరంపర మొదలయ్యేను. కాని ఖురైష్‌ల నిజమైన శక్తి, బలము తగ్గిపోయెను. ఇప్పటి వరకు మదీనాలో అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ బహిరంగంగా అవిశ్వాసునిగా వుండెను. కాని ఇప్పుడు అతడు ఇస్లాంలో చేరినట్లు ప్రకటించుకొనెను. కాని అతడు జీవితాంతం దాంబికునిగా వుండెను. ఇదే స్థితిలో అతడు ప్రాణాలు కోల్పోయెను. ఈ స్పష్ట విజయము అవిశ్వాసులలో అసూయను రగిలించెను. వారు దానిని అదుపు చేసుకోలేక పోయిరి. ఇంతకుముందు ఖురైష్‌లు హజ్రమీ గురించి ఏడ్చేవారు. కాని బదర్ తర్వాత ప్రతి ఇంట్లో రోధనే మిగిలెను. బదర్‌లోని మృతుల ప్రతీకారము కొరకు మక్కాలోని ప్రతి ఒక్కరు తహతహలాడుతుండెను. ఫలితముగా సవీఖ్ సంఘటన, ఉహద్ యుద్ధము సంభవించెను.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాసిరి. బదర్ యుద్ధ ప్రభావము ఇటు అవిశ్వాసుల కొరకు అటు ముస్లిముల కొరకు ఇద్దరికి చాలా గట్టిగా, చిరకాలంగా మిగిలిపోయెను. అందుకే ఈ యుద్ధమునకు ఇస్లాం చరిత్రలో చాలా ప్రాముఖ్యత గలదు. ఎంత వరకనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ యుద్ధము 'యౌముల్ ఫుర్ఖాన్'గా నామకరణం చేయబడెను. అనగా ఆ రోజు ఇస్లాం అవిశ్వాసము మధ్య స్పష్టమైన తీర్పు వెలువడెను. నిస్సందేహంగా బదర్ యుద్ధము తర్వాత కూడ ఖురైష్‌లు మరియు ముస్లిముల మధ్య పరస్పరం భీకర యుద్ధములు సంభవించినవి. ముస్లిములకు అతి క్లిష్టమైన సందర్భములు సైతం వచ్చినవి. కాని బదర్ యుద్ధములో మక్కా అవిశ్వాసుల వెన్నుముక విరిగి పోయెను. దానిని తర్వాత ఎలాంటి శస్త్ర చికిత్స చక్కబెట్ట లేక పోయెను. హతుల సంఖ్యను చూసినచో ఇదేదో పెద్ద ఓటమి కాదు. ఖురైష్ లాంటి జాతిలో 70, 72 మంది సైనికులు హతమవడం జాతీయ వినాశనము కాదు. కాని బదర్ యుద్ధము ఎందుకు యౌముల్ ఫుర్ఖాన్ అనబడినది. ఈ ప్రశ్నకు సమాధానంగా ఉత్తమ పదములను పవిత్ర ఖుర్‌ఆన్ వర్ణించినది. అవి يُقۡطَعَ دَابِرَ الۡكٰفِرِيۡنَ అనగా అవిశ్వాసుల వ్రేళ్ళను పూర్తిగా కోసి వేయబడెను. అనగా బదర్ యుద్ధ దెబ్బ అవిశ్వాసుల మూలాలపై పడినందున అది ముక్కలు ముక్కలయ్యేను.

బదర్‌లో వాస్తవానికి ఖురైష్‌ల వేరు కోసివేయబడెను. ఉత్బ, షైబ, ఉమయ్యా బిన్ ఖల్ఫ్, ఉఖ్బ బిన్ అబీ ముయీత్, నజర్ బిన్ హారిస్ మొదలగు వారు ఖురైష్ జాతికి మెన్నుముకగా వుండిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) కూడ దీని గురించి ఇట్లు వ్రాసిరి. ముస్లిములపై దీని తర్వాత కూడ హింసల పరంపర కొనసాగినదనుటలో ఎలాంటి సందేహం లేదు. వారికి అవిశ్వాసులతో యుద్ధములు జరిగినవి. కాని బదర్ యుద్ధము అవిశ్వాసుల శక్తిని పూర్తిగా క్షీణింపజేసెననుటలో కూడ ఎలాంటి సందేహం లేదు. ముస్లిముల వైభవము వారికి తెలిసినది. బదర్ యుద్ధమును పవిత్ర ఖుర్‌ఆన్ ఫుర్ఖాన్

అని నిర్ణయించెను. దీని గురించి బైబిల్‌లో కూడ భవిష్యవాణి వున్నది. ఇదే విధంగా పవిత్ర ఖుర్‌ఆన్ కూడ ఒక 11వ రాత్రి వార్త అందించి ఇట్లు భవిష్యవాణి చేసినది. వలస తర్వాత ఒక సంవత్సరం గడవగానే అవిశ్వాసుల శక్తి మొత్తం క్షీణించి పోవును. ముస్లిముల కొరకు విజయము, సఫలముతో కూడిన శుభోదయం వెలువడును. కావున పూర్తిగా ఒక సంవత్సరం గడవగానే బదర్ యుద్ధము సంభవించినది. ఇందులో అవిశ్వాసుల పెద్ద పెద్ద నాయకులు హతమైరి. ముస్లిములకు వారి స్పష్టమైన విజయము లభించినది.

బద్రీ అనుచరుల ప్రాముఖ్యత, ప్రాధాన్యతను మనము ఈ విధంగాను అంచనా వేయవచ్చును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సమాజములో అవతరించు మహ్దీకి ఒక గుర్తింపును ఇట్లు వెల్లడించిరి. అతని వద్ద ఒక పుస్తకము కూడ వుండును. అందులో బద్రీ అనుచరుల సంఖ్య 313 ప్రకారము అనుచరుల పేర్లు వ్రాసి వుండును.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. మహ్దీ వద్ద ముద్రించబడిన ఒక పుస్తకముండును. అందులో 313 అనుచరుల పేర్లు వ్రాసి వుండునని హదీస్‌లో వచ్చినందున నేడు ఈ భవిష్యవాణి పూర్తి అయినదని తెలుపుట ఎంతో ముఖ్యము. ఇంతకు ముందు మహ్దీ తానే అని ప్రకటించుకున్న వ్యక్తి మరెవరు లేరనే విషయము విధితమే. అతని కాలములో ప్రెస్ అనగా ముద్రణాలయము అవిష్కృతమగుట కూడ అనివార్యమే. అతని వద్ద ఒక పుస్తకము కూడ వుండవలెను. అందులో 313 మంది అనుచరుల పేర్లు వ్రాసి వుండవలెను. ఈ పని మానవునికి సాధ్యమైనచో ఇంతకు ముందు అనేక అసత్యులు తమను తాము ఇందుకు అర్హులమని ప్రకటించుకునేవారు.

షేఖ్ అలీ హమ్జ బిన్ అలీ మలకుత్తూసీ తమ పుస్తకము జవాహిరుల్ అస్రార్‌లో మసీహ్ మౌవూద్ గురించి ఇట్లు వ్రాసిరి. మహ్దీ కద్‌అ అనే గ్రామము నుండి ప్రకటితమగుదురు. ఇంకా ఇట్లపిరి. అల్లాహ్ ఆ మహ్దీని ధృవీకరించును. దూర దూరము నుండి అతనికి మిత్రులను అందించును. వారు బద్రీ అనుచరులలో పరిగణింపబడుదురు. అనగా మూడు వందల పదమూడు అనుచరుల పేర్లు, సద్గుణములు ఒక ముద్రించబడిన పుస్తకములో వ్రాసి వుండును.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

ఇంతకు ముందు ఒక వ్యక్తి తాను వాగ్దత్త మహ్దీ అని ప్రకటించుకున్న తర్వాత అతని వద్ద ఒక ప్రచురితమైన పుస్తకము వున్నట్లు, అందులో అతని అనుయాయుల పేర్లు వ్రాసి వున్నట్లు ఇంతకు ముందు జరగలేదు. కాని నేను ఇంతకు ముందు కూడ ఆయీనా కమాలాతె ఇస్లాంలో 313 అనుచరుల పేర్లను వ్రాసినాను. ఇప్పుడు మరొక్కసారి ఇతరులకు అవకాశమివ్వకుండా 313 అనుచరుల పేర్లను ఇచట (అంజామె ఆథమ్ పుస్తకము) లో వ్రాస్తున్నాను.

పదునాలుగవ శతాబ్దము ఎటువంటిదనగా ఇందుకు స్త్రీలు కూడ శుభములతో కూడిన పదునాలుగ శతాబ్దము వస్తున్నదని అంటున్నారు. దేవుని మాటలు పూర్తి అయినవి. 14వ శతాబ్దములో అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు అహ్మద్ పేరు గల వ్యక్తి అవతరించెను. అనగా నేను. నా గురించి బదర్ సంఘటనలో భవిష్యవాణి గలదు. అతనికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సలాం చెప్పారు. కాని విచారమేమనగా ఆ రోజు వచ్చినప్పుడు 14వ శతాబ్దపు చంద్రుడు ఉదయించినప్పుడు దుకాణాదా రుడు, స్వార్థపరుడు అని అన్నారు. విచారము! చూసి కూడ చూడనివారు, సమయము లభించినను గుర్తించకపోయిరి. 14వ శతాబ్దములో ఇట్లు అట్లు జరుగునని వేదికలపైకి వచ్చి రోధించినవారు

మరణించారు. ఇప్పుడు వచ్చిన వ్యక్తి అసత్యుడని వేదికలెక్కి అరుస్తున్న వారికి ఏమైనది. వీరికి ఏమైనది. వీరెందుకు చూడరు, ఎందుకు ఆలోచించరు.

అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా 17 ఫిబ్రవరి 1904 డైరీలో వ్రాసి వున్న హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) దైవవాణి 'బదర్ యుద్ధ సంఘటనను విస్మరించకండి' గురించి మనకు అల్లాహ్ తఆలా బదర్ ప్రాముఖ్యత గురించి మంచి అవగాహన కల్పించుగాక! మనము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని రాకను అర్థము చేసుకొనువారమగుదుము గాక! ముస్లిములు కూడ ఈ బదర్ సంఘటన వాస్తవికతను అర్థము చేసుకొందురు గాక! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో వచ్చిన మసీహ్ మౌవూద్‌ను అర్థము చేసుకొందురు గాక! తద్వారా ముస్లిములు మరల కోల్పోయిన తమ వైభవమును సాధించుకొనుటకు అర్హులగుదురు గాక!

ద్వితీయ ఖుత్బా కంటే ముందు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లు తెలిపిరి. వచ్చే శుక్రవారము అహ్మదియ్య జమాఅత్ యు.కె. జల్సా సాలానా (వార్షిక సభ) ప్రారంభమగుతుంది. ఈ సంవత్సరం మూడు, నాలుగు సంవత్సరముల తర్వాత బయటి నుండి జల్సాలో పాల్గొనుటకు అతిథులు వస్తున్నారు. కొందరు అతిథులు ఇప్పటికే చేరుకున్నారు. ప్రయాణము చేస్తున్న వారందరికి అల్లాహ్ తఆలా ప్రయాణములో సౌకర్యములను కలిగించుగాక! అందరు సురక్షితంగా ఇక్కడికి చేరుకొందురు గాక! జల్సా ఉద్దేశముతో నిజమైన లబ్ది పొందుదురు గాక! ఇదే విధంగా యు.కె.లో నివసించే వారు కూడ నిజమైన స్ఫూర్తి, ఉత్సాహముతో జల్సాలో పాల్గొంతురు గాక! మనము జల్సా రోజులలో కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనము పొందాలనే ప్రయత్నము వారి ఉద్ధేశమై వుండవలెను.

ఇంకా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. జల్సాలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథిగా భావిస్తు సేవ చేయవలెను. జల్సాలో విధులు నిర్వహిస్తున్న సేవకులు, వివిధ శాఖలు, సభికులపై మోపబడే బాధ్యతలు, ఆతిథ్యము గురించి వివిధ వివరణ్మాతక ఉపదేశములు చేస్తూ ఇట్లు సూచించిరి. ఎల్లప్పుడు చిరునవ్వుతో వుండాలనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశమును ప్రతి ఒక్కరు ఆచరించవలెను. సేవకులందరు ఉత్తమ రీతిలో తమ తమ విధులను నిర్వహిస్తురు గాక! సభ అన్ని విధాలా శుభదాయకమగుగాక! ప్రత్యేకంగా ప్రతి అహ్మదీ ఈ జల్సా విజయము కొరకు దుఆలు చేస్తుండవలెను. అల్లాహ్ తఆలా ఇదుకు మనందరిని అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*